తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
7 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

## గుత్తి కోయ గుంపులలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- గుండెంగవాయి గుత్తి కోయ గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులు



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** ములుగు జిల్లాలోని గుత్తి కోయ గుంపులలో గిరిజనులకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, గిరిజనులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఏటూరు నాగారం మండలంలోని గుండెటంగ వాయి గుత్తి కోయ గుంపులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏటూర్ నాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని,పనులకు వెళ్లే సమయంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గుంపు ప్రాంతాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు ఎక్కువగా వినియోగించే చెలిమే త్రాగు నీటిని పరీక్షించారు,నీరు స్వచ్ఛమైనప్పటికీ ఆరోగ్య దృష్ట్యా వేడి చేసి చల్లార్చిన నీటిని సేవించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు తమ వివరాలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని, సంబంధిత ఏఎన్ఎం ఆశా వర్కర్స్ సహాయంతో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని,ప్రసవ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సొంత వైద్యం చేయడం తల్లి బిడ్డకు ప్రమాదమని సూచించారు. గిరిజనుల ఆరోగ్యం విషయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ పరిధిలోని గుంపు ప్రాంతాలను నిరంతరం ఆశ వర్కర్స్, ఏఎన్ఎం లు నిరంతరం పర్యవేక్షించాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు మిగతా 2లో..

## కూలీలకు పని కల్పించకపోతే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** కూలీలకు ఉపాధి హామీ పథకం పనులు కల్పించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా చెప్పారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి ఉపాధి హామీ పథకం పనుల కల్పనపై ఎంపిడివోలు, ఎంపీవోలు, టిసిలు, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి హామీ పథకం పనులకు హాజరవుతున్న కూలీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 100 రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 200 మంది కూలీలకు తగ్గకుండా పనులు కల్పించి 300 రూపాయలు వేతనం చెల్లించు విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పనులు కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఉపాది హామీ పథకం పనులు జరిగే స్థలాల వద్ద కూలీలకు త్రాగునీరు, నీడ కొరకు షేడ్ నెట్స్, ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఉదయం 6 నుండి 11 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుండి మిగతా 2లో..

## తీవ్రమైన ఎండల వల్ల కలిగే సమస్యలపై అవగాహన కలిగించాలి



- హనుమకొండ జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 06 (జనం సాక్షి) :** తీవ్రమైన ఎండ వల్ల ఎదురయ్యే వడదెబ్బ, ఇతర ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ పేర్కొన్నారు ఈరోజు వడదెబ్బ లక్షణాలను తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు ఏఎన్ఎంలు, ఆశలు తను పరిధిలో అవగాహన కార్యక్రమాలు కల్పించాలని పేర్కొన్నారు ప్రజలు ఎండ తీవ్రతకు అనుగుణంగా తమ పనివేళలో మార్చుకోవాలని వీలైనంత వరకు మధ్యాహ్నం పూట విశ్రాంతి తీసుకోవాలని తన వెంట త్రాగునీరు తీసుకొని వెళ్లాలని చెప్పారు ముఖ్యంగా వృద్ధులు చిన్న పిల్లలు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధికలు, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు డి ఐ ఓ డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, డెమో వి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## వాగ్దానాలన్నీ కచ్చితంగా నెరవేర్చాలి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట జనం సాక్షి (ఏప్రిల్ 6) :** అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని సిటిజెన్ క్లబ్ లో ఏర్పాటుచేసిన రైతు నిరసన ధర్నా బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ముఖ్య అతిథిగా ఎంపీ అభ్యర్థి కవిత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూప్రాంతం శస్యశ్యామలంగా ఉండాలని మనం ఉంటే, ఎవడు ఎక్కడపోతే మనకేంటి అనే భావనలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. బోనస్ పేరు చెప్పి రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. పేర్కొన్నారు. వరి పంట క్వింటాల్ కి 500 బోనస్, మొక్కజొన్న పంట క్వింటాల్ కి 330 బోనస్ లతో పాటు ఇతర పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పిందన్నారు. చెప్పినట్టుగా బోనస్ డబ్బులు కచ్చితంగా రైతుల ఖాతాల్లో వెయ్యాలి, లేకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు ఊర్లో అడుగుపెట్టనివ్వరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వపు మాటలపై నమ్మకం లేక, వారిపై విశ్వాసం కోల్పోయి నేడు నియోజకవర్గంలో 40వేల ఎకరాలలో రైతులు పంటలు వేయకుండా కాళీగా ఉంచారన్నారు. కేసీఆర్ చొరవతో రామప్ప - పాకాల, రంగాయ చెరువు ప్రాజెక్టుల ద్వారా గతంలో ఈ ఉగాది పండుగ సమయానికి నియోజకవర్గంలో 292 చెరువులకు మత్తడి పోయించిన దమ్మున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. దేశంలోనే లేని ప్రాజెక్టు, కొత్తగా మొట్టమొదటిసారిగా నర్సంపేట నియోజక వర్గంలోని రైతులకు పైలెట్ ప్రాజెక్ట్ కింద రూ. 75 కోట్ల నిధులతో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీ తో పైలెట్ ప్రాజెక్టు తీసుకువచ్చామని పేర్కొన్నారు. వాటికోసం రైతులు 5 నెలల క్రితం డి డి లు కడితే వాటిని తిరిగి వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ శాఖ రైతుల్ని ఇబ్బందులకి గురి చేస్తుందన్నారు. దొంగ ప్రాజెక్టు అంటిరి, దొంగ జీవోలు అంటిరి, చీటింగ్ అంటిరి, నాపై కేసులు పెడితిరి, ఇప్పుడు మీరే అధికారంలో ఉన్నారు కదా, దమ్మూంటే సమీక్ష జరిపించాలని డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నర్సంపేట నియోజకవర్గానికి కొత్తగా 14 సబ్ స్టేషన్లు కట్టించి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కౌలురైతును ఆదుకోవాలి, 2 లక్షల ఋణమాఫీ ఏమైంది?.. రైతుబంధు డబుల్ అన్నావు... ఇప్పుడు అవన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి వైస్ చైర్మన్, ఓ డి సి ఎం ఎస్, జడ్పి ఫ్లోర్ లీడర్, మున్సిపల్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచ్ లు, ఆర్ఎస్ఎస్ గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపు కోసం పాటుపడాలి

● జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గమ్ అశోక్

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 6, (జనంసాక్షి) : పెద్దపెల్లి పార్లమెంట్ చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం క్యాతన్ పల్లి మున్సిపాలిలోభారతీయ జనతా పార్టీ 44వ, ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు క్యాతన్ పల్లి మున్సిపాలిటీలోని 61వ, బూతు అధ్యక్షులు బద్రి సతీష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వేముల సరస్వతి శక్తి కేంద్ర ఇన్చార్జి ఎస్ ఆర్ కె స్కూల్, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ 58, 70 భూత్ లో కళాధర్ రెడ్డి శక్తి కేంద్ర ఇన్చార్జి ఎస్ ఆర్ కె స్కూల్ 71, 72, 73 బూతులో టిఫిన్ బైటక్ నిర్వహించారు. టిఫిన్ బైటక్ క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్



ఆధ్వర్యంలోజరిగినఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, క్యాతన్ పల్లి ఇన్చార్జి రెడ్డా మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ముల్ల పోశం హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి శనివారం మాట్లాడుతూ... వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రధాని కావడం కోసం 400 ప్లస్ ఎంపీ సీట్లు వచ్చే విధంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వర్ చారి, కోటపల్లి మండల ఇన్చార్జి బంగారు వేణుగోపాల్, సీనియర్ నాయకులు ఠాగూర్ ధన సింగ్ ,దండు రాజేందర్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్, ముద్దసాని శ్రీనివాస్, బిజెపి పట్టణ కార్యదర్శి జీడి ప్రభాకర్,బిజెపి నాయకులు జి రెడ్డి కళాధర్ రెడ్డి,ఒరుగంటి సాయి కృష్ణ , బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు బంగారు ప్రసాద్,బీజేవైఎం నాయకులు గుండేటి శ్రీకాంత్,మామిడాల రాజయ్య, మల్లెత్తుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోయ గుంపులలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

వహించడంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అనంతరం గిరిజనుల జీవన విధానం,వారి యొక్క దినచర్య, వేసవికాలంలో అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. గిరిజనులకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అలెం అప్పయ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. 100 మందికి వివిధ ఆరోగ్య పరీక్షలు,25 మందికి మలేరియా,15 షుగర్ పరీక్షలు చేసామని, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డబ్ల్యూఎస్ డిఈ వెంకటసతీష్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్, ఏఈ మోహన్,గ్రిడ్ అధికారి సంధ్యారాణి, రోయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమలత, ఇద్దరు పోలింగ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కమల,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏటూర్ నాగారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లక్షల ఏడు వేలు నగదు పట్టివేత



సిర్పూర్ టి ఏప్రిల్ 7 (జనం సాక్షి) : ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని రైస్ మిల్ వద్ద ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెద్దబండ గ్రామానికి చెందిన వ్యక్తి లక్ష్మయ్య, సిర్పూర్ టీ నుండి పెద్దబండ వెళ్తుండగా సరైన పత్రాలు లేనందున అతని వద్ద నుండి నాలుగు లక్షల ఏడు వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ఎన్నికల నియమావళి నిబంధనల మేరకు ప్రతివ్యక్తి రూ. 50వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామని ఎస్సై తెలిపారు.

## ఘనంగా బిజెపి వ్యవస్థాపక దినోత్సవం



సిర్పూర్ టి ఏప్రిల్ 7 (జనం సాక్షి) : సిర్పూర్ టి మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియా లో భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జెండా ఎగరవేసి కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలుములె శంకర్, బడ్డటి నాసయ్య, నీరటి సత్యనారాయణ,సులిగొండ మహేష్,బండ రవీందర్, ముదిగొండ రాజశేఖర్,రాచర్ల మహేష్, బనర్కర్ సాయి, దుర్గం ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 6(జనం సాక్షి) : అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం వరంగల్ జిల్లా గీసుకొండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జరిగిన మండల స్థాయి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై కమిటీ విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆదర్శ కమిటీలు ఎప్పటికప్పుడు పాఠశాలలను పర్యవేక్షించాలని ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాఠశాలలకు హాజరు ఇతర కార్యక్రమాలు సమీక్షించాలన్నారు. గ్రామ సభ్య సమాఖ్య అధ్యక్షురాలు ఆ గ్రామ పాఠశాలలకు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తారని కన్వీనర్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంటారన్నారు. వీరికి తోడుగా ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను



ఉంటారన్నారు. పాఠశాలలలో మౌలిక వసతులైన త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు మరమ్మత్తులు, విద్యుత్ తదితర వసతులతో పాటు శిథిలావస్థలో ఉన్న భవనాలకు మనమత్తులను గుర్తించి వాటిని చేపట్టి పాఠశాల పునః ప్రారంభానికి ముందే ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈఓ సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ రవీందర్, అమ్మ ఆదర్శ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): వేసవిలో ప్రజలు వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెలలు జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ఎండదెబ్బ వల్ల ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర మందులతో పాటు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని గ్రామ స్థాయిలో ఏ.ఎన్.ఎం, ఆశా వర్కర్లకు వడదెబ్బ తగిలితే చేయవలసిన అత్యవసర వైద్య సేవల గురించి శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని గ్రామాలలో, పట్టణాలలో, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో, కార్మికులు పని చేయు ప్రాంతాల్లో బస్టాండ్ లలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర వైద్య సేవల కోసం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అన్నారు.



ఉష్ణోగ్రతలు పెరిగి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు వేడెక్కి కాలిపోయే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ క్షేత్రాలలో పని చేసే రైతులు మధ్యాహ్నం సమయంలో పురుగు మందులు పిచికారి చేస్తే అస్వస్థకు గురి అయ్యే అవకాశం ఉంటుందని వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే రైతులు ఉదయం 11:00 గంటల వరకు పనులు ముగించు కోవాలని తిరిగి సాయంత్రం 5:00 గంటల తర్వాత పనులు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికలలో, గ్రామపంచాయతీలలో ఏ.ఈ.ఓ ల ద్వారా వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించాలని, అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులు మధ్యాహ్న సమయంలో గొడుగు ఏర్పాటు చేసి ఇళ్లకు తీసుకువెళ్లి వదలాలని సూచించారు.

## కూలీలకు పని కల్పించకపోతే కఠిన చర్యలు

6 గంటల వరకు వాతావరణం చల్లగా ఉన్నప్పుడు పనులు చేపట్టాలని తెలిపారు. కూలీలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. కూలి పెరుగుదలకు చేపట్టాల్సిన అంశాలను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ భవాని శంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ, అదనపు డిఆర్డీఓ, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు టీఏలు, టిసిలు, ఫీల్డ్ అసిస్టెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## చదువు ఒక్కటే పేదల జీవితాన్ని మార్చే ఆయుధం



ఏటూరునాగారం, ఏప్రిల్ 06(జనంసాక్షి) : మండలంలోని కొండాయి గ్రామం ఎంపిపిఎస్ పాఠశాలలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి సంగం నాగరాజు పాఠశాల విద్యార్థుల కోసం లైబ్రరీ ఏర్పాటులో భాగంగా బీరువాను, వివిధ కథల, జనరల్ నాలెడ్జ్, ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు, మ్యాపులు, ఛార్ట్ అందించారు. చదువుల్లో ప్రతిభ కనపర్చిన పిల్లలకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. పిల్లలకు స్నాక్స్ అందించి వారితో సరదాగా గడిపారు. సంగం నాగరాజు ని పాఠశాల ఉపాధ్యాయులు రవి బాలాజీ శాలువాతో సత్కరించి అభినందించారు.

## మృతుడి కుటుంబానికి కడియం పరామర్శ



స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 06 , (జనం సాక్షి) : చిల్పూర్ మండలంలోని వెంకటాద్రిపేట గ్రామా నికి చెందిన సీనియర్ నాయకులు గాదె జయపాల్ రెడ్డి గ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్నా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామానికి చేరుకొని జయపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లుఅర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బిజెపి హయాంలోనే దేశం పురోగతి

- ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**భైంసా మార్చ్ 06 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా ,భైంసా,బిజెపి హయంలోనే దేశం పురోగతి సాధించిందని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. శనివారం భైంసాలోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. 44 సంవత్సరాలు కాలంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి స్థాపించిన బిజెపి పార్టీ రెండు ఎంపీ స్థానాలతోమొదలై నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా అవతరించిందన్నారు. ప్రధాని మోడీ హాయంలో ప్రపంచంలోనే ఐదవ స్థానం మన దేశం సాధించడం గర్వకారణమన్నారు. కరోనా కాలంలో వ్యాక్సిన్ వేయించి ఎందరో ప్రజల ప్రాణాలు కాపాడిన ఘనత బిజెపి దేఅన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 400 స్థానాలు సాధించడమే తమ ధ్యే యమన్నారు.అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, పట్టణ అధ్యక్షులు మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, బాలాజీ పటేల్, బాలాజీ సూత్రావే, గాలి రవి, తూమోల్ల దత్తాత్రి, వేణుగోపాల్, కోర్వ శ్రీకాంత్, వెంకట్రావు పటేల్, తదితరులు ఉన్నారు.

## మరోమారు మోడీ ప్రభుత్వమే



**కాసిపేట, ఏప్రిల్ 6, (జనంసాక్షి) :** దేశంలో మోడీ మీద ఉన్న నమ్మకంతో మరోసారి కేంద్రంలో తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని బిజెపి మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ అన్నారు. కాసిపేట మండలంలోని ముత్యంపల్లిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు సంపత్ ముందుగా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కేశవరెడ్డి, బాకీ కిరణ్, పెద్దపల్లి శంకర్, బాలరాజు, నాగారపు ప్రసన్న , విస్లావత్ సంపత్, తిరుపతి, కార్తీక్ ,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 6, (జనంసాక్షి) :** బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్ప మనోహర్ ను శనివారం బెల్లంపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీజి శంకర్ సింగ్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శంకర్ సింగ్ మాట్లాడుతూ చిప్ప మనోహర్ మూడు పర్యాయాలు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం గొప్ప విషయం అన్నారు. చిప్ప మనోహర్ ఆధ్వర్యంలో సామాన్యులకు సైతం న్యాయం అందుబాటులో తీసుకు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ రావు, సలీమ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 06(జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఘనంగా ఆవిర్భావ దినోత్సవం పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ బీజేపీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల పార్టీ ఆఫీస్ లో జెండా విష్కరించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ ఇద్దరు ఎంపీ లతో 1981 లో జరిగిన పార్లమెంట్ లో ఇద్దరు ఎంపీ లు బీజేపీ నుండి గెలిచి అంచలంచెలుగా బీజేపీ దేశ వ్యాప్తంగా బీజేపీ గెలుస్తుంది. 2014 నుండి ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా విశ్వగురువుగా నరేంద్ర మోడీ ఇదేశాన్ని అభివృద్ధి చేస్తూ కాపడుతున్నారు. రాబోయే ఎన్నికలల్లో దేశ ప్రజలు 400 సీట్లు గెలిపిస్తారు అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, బర్రె శ్యామ్ సుందర్ రెడ్డి, చాడ శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గండు సారయ్య, ఊసకోయిల కిషన్,ముల రాము, గుండెల్లి సదానందం, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు,అంబీర్ కవిత, అయిత సాయి, వేముల ప్రసాద్, పోడేటి బిక్షపతి,బైరి సదానందం, దొంగల రాణా ప్రతాప్,మ్యాకల రాజు,బండారి కర్ణాకర్, బొల్లంపెల్లి శ్యామ్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, గుంటి ప్రవీణ్,అలుగు భాస్కర్,సంపత్ గుండెల్లి వేణు,నోముల బిక్షపతి,గద్ద రాజేందర్, కంచర్ల ధర్మన్నా, ఎర్రగొల్లా రాజమ్మ, కవిత,తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలు, హక్కులు సాధించిన మహనీయుడు బిటిఆర్

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న



పాలకుర్తి ఏప్రిల్ 06 (జనంసాక్షి) కార్మిక వర్గానికి చట్టాలు హక్కులు సాధించిన మహనీయుడు కామ్రేడ్ బి టి రణదీవేగారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీటీ రణదేవ్ గారి 34 వర్ధంతిని పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ భారతదేశ కార్మిక ఉద్యమంలో బీటీ రణదేవ్ గారు కీలక పాత్ర పోషించారని. భారతదేశ కార్మిక వర్గానికి చట్టాలు హక్కులు సాధించిన మహనీయుడు అని కొనియా డారు. భారత పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేస్తుందని. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గ విముక్తి కోసం కార్మికులు సంఘటితంగా పోరాడాలని. తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సవరణలు చేస్తుందని విమర్శించారు. దీని ఫలితంగా కార్మికులు మరింత బానసత్వంలోకి నెట్టివేయబ డుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య, ఎండి మైబు, షేర్ సమ్మయ్య,బోడ యాకన్న, గాదపాక రాములు, చిక్కుడు పరమేష్, ఎండి గుంశ, ఎండి అబ్బాస్, ఈరెంటి నాగన్న, షేరు ఆంజనేయులు, షేర్ సోమయ్య పాల్గొన్నారు,

## కేసీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఊల్లేంగుల సందీప్



**జనగామ బ్యూరో, మార్చి 06(జనంసాక్షి ):** శుక్రవారం రోజున యెర్రవల్లి ఫామ్ హౌస్ లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి జనగామ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అద్యక్షులు సందీప్ ఉల్లెంగుల. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా, జనగామ జిల్లా అభివృద్ధి, పార్టీ కార్యాచరణ గురించి చర్చించారు.

## స్కూల్ స్వీపర్‌కు నెలకు 1 వెయ్యి : వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 05 (జనం సాక్షి) :** మండలంలోని తాటికొండ హై స్కూల్ లో స్వీపర్ గా పనిచేస్తున్న ఎండీ షాజహాన్ కి స్కూల్ ఊడవడానికి జీతం చాలటం లేదు అనీ స్టేషన్ ఘనపూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి కి తెలుపగా, వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి శనివారం రోజున సొంతంగా వెయ్యి రూపాయలు అందజేయడం జరిగింది.అదేవిధంగా తన సొంత ఖర్చులతో ప్రతి నెల వెయ్యి రూపాయాలు ఇవ్వడం జరుగుతుందని సుధీర్ రెడ్డి తెలపడం జరిగింది.ఈకార్యక్రమంలో ఉమ్మగోని రాజు, బర్మా మల్లేశం, దామేర ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ బహిరంగ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 06(జనం సాక్షి) :** తుక్కుగూడ సభకు వంగర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. గ్రామ అధ్యక్షుడు వొల్లాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమం లో వంగర కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి శ్రీరామోజు మొండయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు యాదవ్, సీనియర్ నాయకులు వొల్లాల తిరుపతి, రఘునాయకుల బుచ్చి రెడ్డి, మారం సతీష్, నల్లగొని రమేష్, మర్రి రాజు, గడ్డం సంతు బతిని శ్రీనివాస్, రేణిగకుంట రాజయ్య, వొల్లాల తిరుపతి,మర్రి సురేష్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్తాం..

- ఎమ్మెస్పీ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 06 (జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రుద్రారపు రామచంద్రం ఎమ్మెస్పీ జాతీయ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగల ఓట్లతోని అధికారంలోకి వచ్చి ఒక మాదిగ ఎమ్మెల్యే కూడా మంత్రి పదవి ఇవ్వకుండా మాదిగలను తక్కువ చూపు చూస్తున్న చూస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని మూడు ఎంపీ సీట్లు ఎస్సీలకు ఖరారు చేసిన సందర్భంలో ఒక మాదిగకు కూడా టికెట్ ఇవ్వలేదు మాదిగలను ఇంత చిన్నచూపు చూస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లతోనే బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎమ్మెస్పీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వసంత్ మాదిగ ఎమ్మార్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, ఎమ్మెస్ పి పార్టీ భీమదేరుపల్లి మండల అధ్యక్షులు పారినందుల సురేష్ మాదిగ, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నక్క సునీల్ మాదిగ, హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొలువురు అశోక్, మాదిగ కనకం రాజ్ కుమార్, దిలీప్, అనిల్, రమేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై చొరవతో గుంతలను పూడ్చిన పోలీసులు




**భీమిని, ఏప్రిల్ 6, (జనంసాక్షి) :**భీమినీ మండలంలోని రాంపూర్ ఎక్స్ రోడ్ నుండి టేకులపల్లి పెట్రోల్ పంప్ వరకు ఉన్న మూడు కిలోమీటర్ల రహదారి పూర్తిగా గుంతలమయమై ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బం దులు కలుగుతున్నారు.ఇది గమనిం చిన భీమినీ ఎస్సై విజయ్ కుమార్ పోలీసుల ఆధ్వర్యంలో సుమారు 60 ట్రిప్పుల మొరాన్ని ట్రాక్టర్ల తో గుంతలలో పోసి పూర్తిగా చదును చేశారు. దీంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది తప్పినట్లు అయింది. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మూడు కిలోమీటర్ల రహదారి ప్రయాణికుల పాలిటీ నరకప్రాయంగా మారిందని ఎన్నో ఇబ్బందులు పడుతూ ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగించడం చూసి గుంతలను పూడ్చి వేయాలని సంకల్పంతో ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి గుంతలను పూడవడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# ఘనంగా 44వ బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**నెరడిగొండ ఏప్రిల్6 (జన ంసాక్షి)**బిజెపి పార్టీలో పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు. శనివారం రోజున భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవాన్నిపురస్కరించుకుని మండలంలోని 35 పోలింగ్ బూత్ కేంద్రాలలో పార్టీ జెండాను పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆవిష్కరించారు. అనంతరం అక్కడే టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్ సింగ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని అందుకూ ప్రతీ ఒక్క కార్యకర్తల కష్టం ఉందన్నారు.బీజేపీ పార్టీలో ఎప్పుడూ కూడా పార్టీ కార్యకర్తలకు పెద్దపీట ఉంటుందని అన్నారు.

# కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు

## నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్



**ఖానాపూర్ ఏప్రిల్ 06 (జనంసాక్షి)**కరువు కాలానుగుణంగా వచ్చింది కాదని కాంగ్రెస్ పార్టీ కావాలని తెచ్చిందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ ఉద్ఘాటించారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతు రుణమాఫీ, రూ.500/లు బోనస్ తప్పకుండా ఇవ్వాలన్నారు. రైతు పక్షాన పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుకు బోనస్ ఇచ్చేవరకు ఉపేక్షించే ప్రసక్తే లేదని కార్యకర్తలు కొనుగోలు కేంద్రాల వద్ద నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూ.చ తప్పకుండా నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పాలనలో రైతు పంటను కొనుగోలు చేయాలని ధర్నాలు చేస్తే కాంగ్రెస్ పాలనలో రైతు పంట ఎండిందని ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యమే కరువుకు కారణమని ఆయన నొక్కి చెప్పారు. పాలకులు ఇప్పటికైనా స్పందించి రైతు రుణమాఫీ, రూ.500/-లు బోనస్ చెల్లించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి రాజగంగన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కడం, ఖానాపూర్, దస్తురాబాద్, పెంబి మండలాలకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# వరంగల్లో స్వరాజ్ ట్రాక్టర్స్ 50వ స్వర్ణోత్సవ వేడుకలు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 06 (జనం సాక్షి)** ప్రముఖ ట్రాక్టర్ తయారీ సంస్థ, స్వరాజ్ కంపెనీ వారి 50 యేండ్ల వసంతాల ఉద్వేగపు స్వర్ణోత్సవం వేడుకలు శ్రీనివాస్ ఎంటర్ ప్రైసెస్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఎంజీఎం సెంటర్ నుండి నాని గార్డెన్స్ వరకు స్వరాజ్ ట్రాక్టర్ల జ్యోతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉర్సు గుట్ట దగ్గరలోని నాని ఏసి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన స్వర్ణోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీనివాస్ ఎంటర్ ప్రైసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లాకు సంబంధించిన రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. నిర్వహకులు మాట్లాడుతూ భారత దేశంలో స్వరాజ్ కష్టమర్లు 22 లక్షలు కలిగి ఉన్నామని, 1100మంది డీలర్లు, 10వేల మంది వరకు సేల్స్ ప్రమోటర్లు ఉన్నారని నిర్వాహకులు తెలిపారు, గత దశాబ్దంలో అతి వేగంగా అభివృద్ధి చెందిన సంస్థ స్వరాజ్ అని అన్నారు. స్వరాజ్ కంపెనీ 50 యేండ్ల వేడుకలను వరంగల్లో చేయడం సంతోషంగా ఉంది అని జోనల్ హెడ్ అమల్ చౌదరి అన్నారు. అనంతరం స్టేట్ హెడ్ కర్ణన్ మాట్లాడుతూ మొట్ట మొదటి సారిగా భారతదేశ ఇంజనీర్ల ద్వారా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో స్వరాజ్ ట్రాక్టర్ తయారు చేశామని, 50యేండ్ల వేడుకలను ఘనంగా వరంగల్లో చేయడానికి గల కారణం మాకు గత 47 ఏండ్లుగా శ్రీనివాస్ ఎంటర్ ప్రైసెస్ వారు చాలా సపోర్ట్ చేశారు అని అన్నారు. అనంతరం స్వరాజ్ వారి నూతన ట్రాక్టర్ "స్వరాజ్ టార్గెట్ 630" పేరుతో నూతన ట్రాక్టర్ ను ఘనంగా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్ కంపెనీ జోనల్ హెడ్ అమల్, స్టేట్ హెడ్ కన్నన్, శ్రీనివాస్ ఎంటర్ ప్రైసెస్ జనరల్ మేనేజర్ కుమార్, సదానందం వరంగల్ జిల్లా స్వరాజ్ కంపెనీ ఉద్యోగులు వరంగల్ టీమ్ మేనేజర్, కృష్ణకాంత్, శ్రీకాంత్, సాగర్, రవిశంకర్, నజీమ్, నరసింహ, రాజు, నాగరాజు, మధు, శ్రవణ్ ప్రముఖ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ-టిఫిన్ బైటక్ కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ వన్నాల వేంకటరమణ



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 06 (జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు దేశం అంతట పోలింగ్ బూత్ స్థాయి లోని బూతులను సమీక్షిస్తూ టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని దేశమంతటా నిర్వహించమని ఆదేశించడం జరిగింది.అందుకు అనుగుణంగా సీకేఎం కళాశాల పరిధిలో 22,23,24 వ బూతులలో జరిగిన టిఫిన్ బైటక్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ బిజెపి నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ డాక్టర్ వన్నాల వెంకటరమణ గారు మాట్లాడుతూ.... ఈ బైటక్ లో ముఖ్య ఉద్దేశం పార్టీని పూర్తిస్థాయిలో సమీక్షించి ప్రజలతో మమేకమై పార్టీ బూత్ స్థాయి కార్యకర్త 10 సంవత్సరాల నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వ పాలనలో దేశానికి రాష్ట్రానికి చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఫిర్ ఎక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో ముచ్చటగా మూడోసారి బిజెపి పార్టీ గెలుపు దిశగా కృషి చేయవలసిన అవసర బాధ్యతగా మన అందరి పైన ఉంది. 1952లో జన సాంగ్ ఆవిర్భావం ఉంది. 1980 బిజెపి పార్టీ ఆవిర్భావ అనంతరం నేటి వరకు బిజెపి పార్టీ మూలాలు మన తెలంగాణలో, వరంగల్ లో ఉన్నాయి దాని ఫలితమే జన సాంగ్ కాలం నుంచి నేటి వరకు మన వరంగల్ జిల్లా లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మేయర్ లాంటి పదవులు పాలు దాఫాలుగా పదవులు చేపట్టడం జరిగింది. ఈ మే 2024 లో జరగబోయే లోక్సభ ఎన్నికలలో మూడ్ ఆఫ్ ది నేషన్ ఇస్ మోడీ దిశగా ప్రజల యొక్క మూడ్ ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు దిశగా మలుచుకుంటే వరంగల్ లోక్సభ బిజెపి అభ్యర్థి గెలుపు తథ్యమని డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో తాబేటి వెంకట్ గౌడ్ , కాసు శిల్ప ,జన్ను సుబ్రహ్మణ్యం ,విప్పా సుధాకర్ , హనుమంత్ శర్మ , మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి 44వ ఆవిర్భావ వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 6 (జనంసాక్షి)** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ బిజెపి జెండాను ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6, 1980వ సంవత్సరంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యాం ప్రకాష్ ముఖర్జీ ఆధ్వర్యంలో ఆనాడు మాజీ ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీతలు అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్కే అద్వానీ, సారాధ్యంలో భారతీయ జనతా పార్టీగా ఏర్పడిన నాటి నుండి ఎందరో కార్యకర్తల త్యాగాలతోని రెండు పార్లమెంట్ సీట్ల నుండి ఈరోజున భారతీయ జనతా పార్టీ ఒంటరిగా అధికారంలోకి రావడం వెనుక ఎందరో భారతీయ జనతా పార్టీ మహానుభావుల కృషి ద్వారానే భారతీయ జనతా పార్టీ రెండోసారి అధికారంలోకి వచ్చి మూడోసారి కూడా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర హెూంశాఖ మంత్రివర్యులు అమిత్ షా సారద్యంలో మూడోసారి అధికారంలోకి రాబోతున్నది. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన జీవితాన్ని దేశాభివృద్ధి కోసం నిరంతరం విరామం లేకుండా భారతదేశాన్ని ప్రపంచంలోనే ప్రథమ స్థాయిలో నిలబెట్టడం, పేద మధ్యతరగతి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం భారతదేశ ప్రజలు కూడా మరొకసారి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని చూస్తా ఉన్నారు. 500 సంవత్సరాల క్రితం నుండి హిందువుల ఆరాధ్యదైవైనటువంటి శ్రీరామ మందిరాన్ని నిర్మించడంలో కూడా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం లో కూడా భారతీయ జనతా పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్, పెరుమాండ్ల రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాయిని శ్రీనివాస్, వివిధ మోర్చల మండల నాయకులు బూత్అధ్యక్షులు శక్తి కేంద్రీ ఇన్చార్జిలుకేంసారపు ప్రభాకర్, సాద సాధానందం, పిట్టల నాగరాజు, కుమారస్వామి, చింతల రాజేందర్, అశోక్ , శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జనజాతర సభకు భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**జనగామ బ్యూరో, మార్చి 06(జనంసాక్షి ):** ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సభ వేదికగా పార్టీ మేనిఫెస్టోను తెలుగులో విడుదల చేయనున్నారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హామీలను కూడా ప్రకటించనున్నారు. జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సుమారుగా 600 వాహనాలలో ఈ సభకు కార్యకర్తలను తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వాహనాశ్రయాన్ని జండా ఊపి ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు మరియు సామాన్య ప్రజలు అన్ని రకాల వర్గాలు సుఖ సంతోషాలతో ఉన్నారని, ప్రభుత్వ పథకాలు అన్ని రకాల వర్గాలకు సంతోషకరంగా ఉన్నారని అన్నారు. జనగామ నియోజకవర్గం లో అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభంజనం కొంసాగుతుందని కేసీర్ దొంగదీక్షలు చేసినట్లే దీక్ష యాత్రలు చేస్తూ ముసలి కన్నీరు కారుస్తుండని, రైతులపై ప్రేమ ఉంటే మోడీ తీసుకొచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు పార్లమెంట్ లో ఎందుకు మద్దతు ఇచ్చాడో చెప్పాలని ప్రశ్నిస్తున్నా అని, రైతుల నిజమైన బాధలు తెలుసుకోవాలని అనుకున్నోడు దేవరుప్పుల యాత్రకు ముందే ఎందుకు బోర్లు వేయించాడన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా ఎన్నో కుట్రలు, ఫోన్ ట్యాపి%శీ% గ్ చేశాడు... జనగామలో నా ఇంటికి దగ్గరలోనే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇండ్లను అద్దెకు తీస్కొని నా, నా కుటుంబీకుల ఫోన్లు ,నా వ్యక్తిగత కార్య దర్శి,నా అనుచర వర్గం ఫోన్ లు ట్యాప్ చేసి దొంగ ఓట్లు చేర్పించి అక్రమంగా గెలిచాడని, మోసాలు కేసీర్ నైజం అందుకే ఇంటికి పంపారు. సిగ్గు లేకుండా రాతుల్ని రెచ్చగొడుతూ యాత్రలు చేస్తుండు. కేసీర్ పనైపోందని,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుంది .భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ లో కడియం కావ్యను అత్యధిక మెజార్టీ తో గెలిపిస్తాం.కేసీర్ ను దగ్గర ఉండి చుసిన వ్యక్తిగా చెబుతున్నా అయన మోసగాడు లక్ష కోట్ల ఆస్తులు పోగేసుకుండని వాటిపై విచారణ జరిపి ప్రజలకు పంచాలి అని డిమాండ్ చేశారు.

## తుక్కుగూడ కు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**టేకుమట్ల.ఏప్రిల్06 (జనం సాక్షి)** హైదరా బాదులోని తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే తెలంగాణ జన జాతర భారి బహిరంగ సభకు టేకుమట్ల మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమారుగా 200 మంది తరలివెళ్లారు.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ మండల కేంద్రంలో జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,జిల్లా నాయకులు కొయ్యల చిరంజీవి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్,ఎడ్ల రమేష్,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి,బొల్లెపెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు నిత్యవసర వస్తువుల పంపిణీ



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 06 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో శనివారం రంజాన్ పర్వ దినం పురస్కరించుకొని 200 మంది పేద ముస్లింలకు సేమియా చక్కెర కుడుకలు నూనె ఉప్పు ఉల్లిగడ్డ గోధుమపిండి మొదలైనటువంటి నిత్యవసర వస్తువులను ఉరుసు దర్గా పీఠాధిపతి నవీర్ బాబా గడి లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఏ జబ్బార్ మాట్లాడుతూ ప్రతి ఏటా పేద ముస్లింలందరికీ రంజాన్ సందర్భంగా తమకు తోచిన విధంగా సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి నవీద్ బాబా, బాబా, చాంద్ పాషా, దస్తగీర్, హసన్ అలీ బేగ్, మగుదుం తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో మెరిసిన 'సువిద్య' కాలేజీ

### స్టూడెంట్స్ ను అభినందించిన కరస్పాండెంట్ రాజు



**చిట్యాల, ఏప్రిల్ 06 (జనంసాక్షి)** మండలకేంద్రంలోని 'సువిద్య' డిగ్రీ కాలేజీ స్టూడెంట్స్ శుక్రవారం విడుదలైన ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మెరిసారు. ఈ మేరకు మండలకేంద్రంలో శనివారం కాలేజీ కరస్పా ండెంట్ కందికొండ రాజు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ ఫలితాలు విడుదల కాగా, చిట్యాల మండల కేంద్రములోని గల సువిద్య డిగ్రీ కాలేజీ, యూనివర్సిటీ పరిధిలో అత్యుత్తమ ఫలితాలతో మొదటి వరుసలో నిలిచినట్లు చెప్పారు. బికాం కంప్యూటర్ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో బెజ్జంకి శ్రీజ 7.29, మేరుగు వరుణ్ 6.82 , బెజ్జంకి శ్రావణి 6.34 జీపీఏ సాధించారని, బికాం మూడవ సెమిస్టర్ లో ముప్కె లిఖిత 7.66, పెసరు సాత్విక 6.61, నిమ్మల గోపి 6.50, సోలంకి మేఘన 6.40, మేకల సోని 6.38, అంబీరు నిఖిత 6.08, మనుబోతుల అంజలి 6.03 జీపీఏ, బీకాం ఐదవ సెమిస్టర్ లో సముద్రాల మధూకర్ 7.92, బొజ్జం స్వప్న 7.39, మొగులోజు ఉదయ్ కిరణ్ 7.24, బచ్చల హేమంత్ 7.10, నూనేటి ప్రవళిక 6.97 జీపీఏ, బీఎస్సీ విభాగంలో పెరవేని రాజ్ కుమార్ 7.73, తుమ్మల దివ్య 7.65, నాగారపు స్వాతి 7.52, బొజ్జం స్వాతి 7.47, పిట్టల అమూల్య 6.69, పున్నం అభి 6.35 జీపీఏ సాధించినట్లు తెలిపారు. డిగ్రీ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిన స్టూడెంట్స్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు. మారుమూల ప్రాంతంలో ఉన్న సువిద్య కాలేజీలో ఇంత మంచి ఫలితాలు రావడం ఆనందంగా ఉందని, కార్పోరేట్ కాలేజీలకు ధీటుగా తమ కాలేజీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం హర్షనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఇంచార్జి నోముల వేణు, అధ్యాపకులు లోకేందేర్, సాంబయ్య, మమత, రవీందర్, ప్రియతం కరుణాకర్, తిరుపతి పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**నర్సంపేట జనం సాక్షి (ఏప్రిల్ 6)**వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఖానాపూర్ మండల పరిధిలోని అశోకనగర్ లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మండల ప్రత్యేక అధికారి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, లతో కలిసి పరిశీలించారు. గ్రామాల్లో చివరి ఇంటి వరకు త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరగాలన్నారు. గ్రామంలో ప్రజలను నీటిసరఫరా తీరును అడగగా సంతృప్తి వ్యక్తం చేశారు. బోర్‌వెల్స్, చేతి పంపుల పనితీరుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అనివార్య కారణాల వలన నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మరమ్మతులకు గురైన బోర్లు, చేతి పంపులను వెంటనే బాగుచేయించాలని సూచించారు. సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు సందర్శించి తాగునీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఓవర్‌హెడ్ ట్యాంకులను, బోర్ల ను పరిశీలించి నీరు ప్రజలకు తగినంతగా సరఫరా చేస్తున్నారా అని కార్యదర్శులను అడిగి తెలుసు కున్నారు.కలెక్టర్ వెంట డీఈ ఓ వాసంతి, ఎంపీడీఓ , తహసీల్దార్, ఎంపీఓ, ఏపీఓ, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఖానాపూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్, కెజిబివి పాఠశాలలను, అశోక్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి చేయవలసిన మరమ్మత్తులు పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించుకొని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

## దేగాం గ్రామంలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**భైంసా మార్చ్ 06 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,బైంసా మండలంలోని దేగాం గ్రామంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బైంసా మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సిరంసుష్మ రెడ్డి బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి హయంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ నాయకత్వంలో పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సుభాష్ పటేల్,నాయకులు చంద్రకాంత్ పటేల్, కిష్టయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ మహదేవ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో బలరాం జాదవ్



**బోథ్ ఏప్రిల్6(జనంసాక్షి)**గ్రామస్తుల ఆహ్వానం మేరకు బజార్ హత్నూర్ మండలం బూతాయి గ్రామంలో శ్రీ మహదేవ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కళశ పూజ కార్యక్రమంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ మహాదేవ్ విగ్రహాన్ని దర్శించుకొని ప్రజలందరు సుఖశాంతులతో జీవించాలని,పల్లెలన్ని పాడిపంటలతో విలసిల్లాలని భగవంతుని ఆశీర్వాదం మీపైన ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.పిలవగానే వచ్చినందుకు బలరాం కు గ్రామస్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



**మంగపేట ఏప్రిల్ 06(జనం సాక్షి)**జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పొదుమూర్ గ్రామం లోని మసీదు వద్ద శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై గొదరి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు చాలా ప్రత్యేకమైనదని రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని హిందూ ముస్లింలు అన్నదమ్ములు అనే విధంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, గౌరవస లహాదారులు సయ్యద్ బాబా,కార్యదర్శి బండపల్లి రవి,ప్రచార కార్యదర్శి మహమ్మద్ ఇంతి యాజ్, గగ్గూరి మహేష్,కార్యవర్గ సభ్యులు, ఖాలీద్,అఫ్రోజ్ ముజీమ్ పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఆర్టీసీ



**బచ్చన్నపేట ఏప్రిల్ 6 ( జనం సాక్షి)** ప్రజల సౌకర్యార్థం ఆర్టిసి వ్యవస్థలో పనిచేస ్తున్నటు వంటి బస్సులు సమయపాలన పాటించడం లేదని ప్రయాణికులు అంటున్నారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని బస్టాండ్ లో ప్రయాణికులు జనం సాక్షితో మాట్లా డుతూ .బచ్చన్నపేట నుండి జనగామ వెళ్లేందుకు రెండు గంటలపాటుగా వేచి చూస్తున్న ఒక్క బస్సు రాలేదని . కానీ ఒకేసారి రెండు బస్సులు రావడంతో మేం అంద రం ఇబ్బంది పడుతున్నామని అన్నారు బస్సు బస్సు కు మధ్యన ఆర్టీసీ నిబంధనల ప్రకా రం బస్సులు రావాలని వారన్నారు . ఇకనైనా ఆర్టీసీ అధికారులు బస్సులను సమ యపాలన పాటించి ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా చూడాలని తెలిపారు. అదేవి ధంగా బచ్చన్నపేట బస్టాండ్ లో మూత్రశాలలు నీటి సౌకర్యం లేదని మండల కేంద్రంలో ప్రయాణికులకు సౌకర్యార్థం వసతులు కల్పించాలని జనం సాక్షి డిఎం కు విజ్ఞప్తి చేశారు

# మళ్లీ నరేంద్ర మోడీని ప్రధానిని చేయాలి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 06 (జనం సాక్షి)** రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో దేశంలో బిజెపిని బాజీ భారీ మెజారిటీతో గెలిపించి మళ్లీ నరేంద్ర మోడీని ప్రధాని చేయాలని సీనియర్ బిజెపి నాయకులు కొల్లూరు యోగానంద్ అన్నారు ఈ మేరకు 41 డివిజన్ ఉరుసు ఎస్సీ కాలనీలో బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే ఒక గొప్ప దేశంగా తీర్చిదిద్దిన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని అందరూ బలపరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంద బాబురావు పోలేపాక జనార్ధన్ మైదం సుదర్శన్ ఎండి యూసుఫ్ వెలుగొండ రాజేష్ మంద శ్యామ్ వాసుదేవ్ గాదే ప్రవీణ్ మేకల మొగిలి పాల్గొన్నారు

# 42వ డివిజన్లో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 6 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేట నెహ్రూ సెంటర్ వద్ద శనివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సీనియర్ బిజెపి నాయకులు కొల్లూరు యోగానంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం యోగానంద్ మాట్లాడుతూ భారతదేశంలో రాబో యే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి భారీ మెజారిటీ ఇచ్చి మళ్లీ నరేంద్ర మోడీని ప్రధా నమంత్రిని చేయాలని ఆకాంక్షించారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బిజెపి అధికారంలో ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోహనా చారి, పరమేశ్వర్, బోయిన రాజు, దుగ్యాల అశోక్, మంద బాబురావు, వేల్పుల రాజేష్, శ్రీరామ్ వెంకన్న, చిట్ల సారయ్య, మానుపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వీప్ ప్రచార కార్యక్రమాలతో ఓటర్లలో చైతన్యం తేవాలి



**జనగామ బ్యూరో, మార్చి 06(జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమాలు ఓటర్లను చైతన్య వంతులను చేస్తూ అవగాహన పెంపొందించేలా విభిన్న రీతులలో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నిబంధనలను పురస్కరించుకొని చేపడు తున్న స్వీప్ ప్రచార కార్యక్రమాల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు విశిష్టతను తెలియపరుస్తూ ఓటర్లను చైతన్య వంతులను చేయడంలో, అవగాహనపరిచేందుకు చేపడుతున్న స్వీప్ కార్యక్రమాలు ఓటరు తన ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకునేలా బాధ్యతను గుర్తుకు తెచ్చేలా విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. కళాశాలలలో ఆసక్తి కలిగిన విద్యార్థులను బ్రాండ్ అంబాసిడర్లుగా గుర్తిస్తూ ఫైవ్ కెరన్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఇంటింటికి ప్రచారం నిర్వహించాలన్నారు. మహిళల్లో ఐక్యత నెలకొల్పే దిశగా రంగోలి కార్యక్రమాలు చేపట్టాలని, ఓటు ఆవశ్యకతను తెలియజేసేలా పోటీ తత్వం నెలకొల్పి విభిన్న కార్యక్రమాలతో ప్రచారం చేపట్టాలన్నారు. ఫ్లెక్సీలతో ప్ల కార్డులతోను నినాదాలు చేయిస్తూ ఎన్జీవోస్ టీఎన్జీవోస్ ఉద్యోగస్తులతో బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు. గ్రామ సమైక్యలతో గ్రామాలలోనూ, మెప్మా మహిళలతో వాడలలోనూ మండల కేంద్రాల లోనూ సభలు నిర్వహించుకునేందుకు స్టేజి, మైకు ఏర్పాట్లకు మొబైల్ వ్యాను ద్వారా ప్రత్యేక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువ ఓటర్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉన్నందున ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు మహిళా ఓటర్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటు శాతం తక్కువగా పోలైన ప్రాంతాలను గుర్తించి ఓటు శాతం పెరిగేలా సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఆదిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రతి స్వీప్ కార్యక్ర మం లోనూ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మే, 13 వ తేదీని ప్రదర్శింప చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమాజ ంలోని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రతిభా వంతులను గుర్తించి ఓటరు చైతన్య కార్యక్రమాలలో పాల్గొనేలా కృషి చేయాల న్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్ కుమా ర్ జనగామ గన్ పూర్ స్టేషన్ ఆర్డీవోలు కొమరయ్య వెంకన్న స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ బహిరంగ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

## జెండా ఊపి బస్సును ప్రారంభించిన మండల అధ్యక్షులు తిరుపతి



**చిట్యాల ఏప్రిల్ 6 (జనంసాక్షి)**మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో చలో తుక్కుగూడ బస్సు కు జెండా ఊపి ప్రారంభించారు .ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకరావడానికి భారీ బహిరంగ సభకు హాజరవుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న జాతీయ నాయకులందరు హాజరవుతున్న సభకు చిట్యాల మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య , వికలాంగుల జిల్లాఅధ్యక్షులు కొడారి సారయ్య దళిత కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శిలు గడ్డం కొమురయ్య, రవీందర్ రెడ్డి, మండల ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బోట్ల రవి, నందరాజు నాయక్, ఓబిసి మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణగౌడ్, గ్రామ అధ్యక్షులు బండి రాజు, నాయకులు నక్క భాస్కర్,సి ఆర్ పల్లె ఉపసర్పంచ్ ఎస్సీ సెల్ మండల నాయకులు పర్లపెల్లి కుమార్,గుంటుక కిషోర్, కైలాపూర్ గ్రామ అధ్య క్షులు మేకల రాజన్న, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు



## జెండా ఆవిష్కరణ టిఫిన్ బైటక్

**మల్హర్, ఏప్రిల్ 06(జనంసాక్షి)మండల** కేంద్రమైన తాడిచర్లలో శనివారం బిజెపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి పార్టీ మంథిని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన బిజెపి పార్టీ నేడు అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు నరేంద్ర మోడి ముందుకు సాగుతున్నాయి దేశం కోసం, ధర్మం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రదాని మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. అంకితదీక్షతో ఎందరో నాయకులు అనేక కష్టనష్టాలకోర్చి నిరంతరం పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పేరాల రాజేశ్వర్ రావు, బూత్ అధ్యక్షులు రాగం విజయ్ కుమార్, బండి శ్రీనివాస్, అంగజాల సంజీవ్, తోకల గణేష్, మల్లెవేణి రమేష్, గాదనవేన రాజయ్య, కోట నవీన్, జొన్నల శేరాలు, సమ్మయ్య, చందు, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవం -జెండావిష్కరణ



**తొర్రూరు టౌన్: ఏప్రిల్ 6 ( జనం సాక్షి)** భారతీయ జనతాపార్టీ ( బీజేపీ) 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి,లాల్ కృష్ణ అద్వానీ గార్ల నాయకత్వంలో 1980లో ఏప్రిల్ 6 న బీజేపీ ఆవిర్భావం జరిగింది అని,అతి తక్కువ సమయంలో దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించి నేడు 14కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ ఎదిగింది అని తెలిపారు.మిత్ర పక్షాలతో కలిపి దేశవ్యాప్తంగా 25రాష్ట్రాల్లో అధికారంలో ఉందని,303మంది పార్లమెంటు సభ్యులు, మిత్ర పక్షాలతో కలిపి 343మంది ఎంపీలతో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ఒన్ సాగుతుంది అని తెలిపారు.ఇప్పటికే వరుసగా రెండు పర్యాయాలు విజయవంతంగా పూర్తి చేసి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాబోతుంది తెలిపారు. ధేశం ఫస్ట్ పార్టీ నెక్స్ట్ అంటూ ధేశ హితం కోసం పని చేసే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు.సభ్ కా సాత్ సభ్ కా వికాస్ అనే నినాదంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం క్రృషి చేస్తున్న పార్టీ బీజేపీ అని తెలిపారు .వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రదాని నరేంద్ర మోడీ గారికి కానుకగా అందించేందుకు బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.అనంతరం జాతీయ పార్టీ పిలుపు మేరకు బూత్ కమిటీ సభ్యులు, అద్యక్షులు, రాష్ట్ర, జిల్లా,మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, మండలంలోని వివిధ మోర్చాల భాద్యులు అందరూ కలిసి టిఫిన్ బైఠక్ లో పాల్గొని బూత్ వారీగా సమీక్ష, ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, వివిధ మోర్చాల భాద్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు కిన్నెర యాదగిరి, మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు, సిహెచ్.విజయ్ కుమార్, శ్రీనివాస్ చారి, పప్పుశెట్టి సంతోష్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్, శ్రీనివాస్, కుమ్మరికుంట్ల శివ, హరీష్, విష్ణు వర్ధన్ చారి ,రాజ్ కుమార్, శివసాయి నగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా ప్రణాళికాబద్ధంగా ప్రజలకు తాగునీరు అందించాలి

## మంచి నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి, అగ్రికల్చర్ డైరెక్టర్ బి. గోపి



**జనగామ బ్యూరో, మార్చి 06(జనంసాక్షి ):** శనివారం నాడు, జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో తాగు నీటి ఎద్దడి నివారణపై జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి, అగ్రికల్చర్ డైరెక్టర్ బి. గోపి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి బి. గోపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ తాగునీటి సమస్యపై అత్యంత ప్రాధాన్యత వహిస్తోం దన్నారు. జిల్లాలో వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు తాగునీరు అందిం చడంలో క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ స్థానిక నీటి వనరుల ద్వారా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివరించారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో వర్షాపాతం తక్కువగా నమోదైందని అన్నారు. భూగర్భ జలాల నీటి మట్టం 13.42 (2015-16) నుంచి ప్రస్తుతానికి 6.22 మీటర్లకు పడిపోయిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ తాగునీటి సరఫరాను ప్రణాళికాబద్ధంగా అందించాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేసుకొని తాగునీటి సమస్యలను గుర్తించి వెంటనే తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. హ్యాండ్ పుంపులు, బోర్ వెల్స్, తదితర తాగునీటి వనరులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కడైనా తాగునీరుకు సంబంధించి ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, దాని ప్రకారం ప్రతి వారానికోసారి ఎంపిడిఓలు రెండు గ్రామ పంచాయతీలను, అలాగే ఎంపీవోలు రెండు గ్రామాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. అలాగే మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో సమీక్షలు నిర్వహించాలన్నారు. ఎస్డిఎఫ్ కు సంబంధించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్లు త్వరితగతిన మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈఓ, ఇంఛార్జి డిపివో అనిల్ కుమార్, డీఏఓ వినోద్ కుమార్, డీఈఓ రాము, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# రంగసాయిపేట నుండి తుక్కుగూడ బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 06 (జనం సాక్షి)** తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభకు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగసాయిపేట కి చెందిన కాంగ్రెస్ శ్రేణులు శనివారం స్థానిక మహంకాళి దేవాలయ ప్రాంగణం బస్సుల్లో బయలుదేరారు ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కెడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మంతెన సునీత, బోలుగొడ్డు అనిల్, వనపదాసు కృష్ణ, ఎలుగు సాంబేశం , గడ్డం కుమార్, ముణుకుంట్ల చంద్రమౌళి , వడ్డే శిరీష్, మల్లయ్య, కుమార్, రబ్బానీ, రంజిత్, షేర్ల ప్రభాకర్, ఎలియ, రాజు, మమత, లావణ్య, రేణుక, కల్పన సుభద్ర , రజిత, దేవిక, వసంత, ఇందిరా, కవిత తదితరుల వెళ్ళారు.

# మేరు సంఘం ఉగాది నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలకుర్తి, ఏప్రిల్ 06 (జనం సాక్షి)** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి మేరు సంఘం పాల కుర్తి ఆధ్వర్యంలో శనివారం మండల మేరు భవనంలో మండల అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంఘ సభ్యుల సమావేశంలో జనగామ జిల్లా మేరు సంఘం ఉగాది నూతన సంవత్సర (క్రోధి నామ సంవత్సర ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025) క్యాలెండర్, మేరు కుల దైవం శ్రీ శ్రీ శ్రీ జరగిరి శంకర దాసమయ్య చిత్రపటాలను జిల్లా మేరు సంఘం అధ్యక్షులు రాపర్తి ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న చేతుల మీదుగా ఆవిష్కరించి సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాపర్తి ప్రశాంత్ మాట్లాడుతూ మేరు కులస్తుల ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు సోమ సత్యం, జనగామ మేరు సంఘం టౌన్ అధ్యక్షులు రామగిరి శ్రావణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు, కీర్తి యాదగిరి,మండల కార్యదర్శి గూడూరు లెనిన్, మాశెట్టి లక్ష్మీ నారాయణ, గూడూరు రవి, కీర్తి కుమార్ , కీర్తి శేఖర్ , కీర్తి రవి, కీర్తి వెంకటయ్య, గట్ల నాగరాజు, పొడిశెట్టి ప్రభాకర్, సంగ వెంకటేశ్వర్లు, గూడూరు నిరంజన్, గూడూరు రమేష్, కీర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

## మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇవ్వాలి

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




**జనగామ బ్యూరో, మార్చి 6(జనంసాక్షి ):** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే నెరవేర్చాలని జనగామ ఎమ్మెల్యేపల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేసారు. శనివారం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు జనగామ జిల్లా కేంద్రంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని కౌలు రైతులకు హామీ ఇచ్చిన విధంగా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ధాన్యానికి మద్దతు ధర అందించడంతోపాటు 500 రూపాయల బోనస్ చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల రైతులు సాగునీరు అందక పంట నష్టపోయారన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 25వేల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచిన హామీలు పూర్తి చేయని కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నిరసన దీక్షలో బారాస నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# రాజధానికి తరలిన కాంగ్రెస్ శ్రేనులు



**ఖానాపూర్ ఏప్రిల్ 06 (జనంసాక్షి)**రాజధాని లోని తుక్కుగూడలో నిర్వహి స్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. క్యాంపు కార్యాలయంలో పోగైన కార్యకర్తలు ప్రత్యేక వాహ నాల్లో తరలి వెళ్లారు. సభకు వెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ తో పాటు పలువురు నాయకులు, ముఖ్య నేతలు ఉన్నారు.

# నియోజకవర్గ అబ్జర్వర్ గా షబ్బీర్ పాషా



**ఖానాపూర్ ఏప్రిల్ 06 (జనంసాక్షి)**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ గా షబ్బీర్ పాషా ను నియమిస్తూ ఏఐసిసి మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘురి, వైస్ చైర్మన్ తెలంగాణ ఇన్చార్జి ఫర్హాన్ అజ్మీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా షబీర్ పాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత అప్పగించుటలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే పార్టీ బలోపేతానికి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## లింగంపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

### సిపిఎం బచ్చన్నపేట మండలం ఇంఛార్జి సుంచు విజేందర్



**బచ్చన్నపేట ఏప్రిల్ 6 ( జనం సాక్షి )** బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి గత సంవత్సర కాలం నుండి ఆర్టిసి బస్సు రాక గ్రామ ప్రజలు. విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం బచ్చన్నపేట మండల ఇంచార్జి సుంచు విజేందర్ అన్నారు. శనివారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో జనగామ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ కు లింగ ంపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ సిపిఎం బృందం వినతి పత్రాన్ని అందించమన్నారు . ఈ సందర్భంగా విజేందర్ మీడియాతో మాట్లాడుతూ గతంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు లింగంపల్లి మీదుగా హైదరాబాద్ కు చేర్యాలకు వెళ్లేదని అట్టి బస్సు ప్రస్తుతం రావడం లేదన్నారు. జిల్లా కేంద్రానికి మండల కేంద్రానికి వెళ్లాలంటే చేర్యాల మీదుగా జనగాం జిల్లా కేంద్రానికి రావాల్సి వస్తుందన్నారు. మండల కేంద్రానికి రావాలన్నా చేర్యాలకు వెళ్లి బచ్చన్నపేటకు వస్తుందన్నారు. ఏదైనా అత్యవసరం ఉంటే ప్రైవేట్ వాహనాల్లో వెళ్లాలంటే వందలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రైవేట్ వాహనాలలో వెళ్ళితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నదని. ప్రస్తుతం ఉదయం నుండి రాత్రి వరకు స్కూల్ పిల్లల కోసం ఒక్క ట్రిప్పు మాత్రమే నడుస్తుందని స్కూల్ పిల్లలు కాలేజీ పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఇప్పటికైనా లింగంపల్లి నుండి బచ్చన్నపేట మీదుగా జనగామ జిల్లా కేంద్రానికి ఒక రోజుకు రెండు ట్రిప్పులు నడిచే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వెంకటవ్వ అన్ని బోయిన రాజు తాడెం రాములు పొన్నాల రాజవ్వ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వామి వారి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 06 , ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిలుపూరు గుట్ట శ్రీశ్రీ శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానము నందు శనివారం శ్రీ స్వామి వారి వార కళ్యాణము అర్చకులువేదమ ంత్రోచర ణలతో ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. దేవాలయానికి వచ్చిన భక్తులు కళ్యా ణాన్ని కన్నులపండుగగా తిలకించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.శ్రీ స్వామివారి కళ్యాణానంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి లక్ష్మీ ప్రసన్న , ఆలయ ఉత్సవ కమి టీ చైర్మన్ మామిడాల యాదవ రెడ్డి, ప్రధాన అర్చకులు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రిశ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, వీరన్న, విశాల్, కృష్ణ, శేఖర్, మహేష్, అన్నదాన దాతలు రఘునాథ పెల్లి మండలం కంచన పెల్లి గ్రామానికి చెంది న రాపోలు చంద్రశేఖర్ –చంద్రకళ, కూతురు శిరీష, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రైతు నిరసన దీక్ష



**బెల్లంపల్లి, ఏప్రిల్ 6, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలో శనివారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలతో గద్దెనెక్కి, ఇప్పుడు రైతులను తిప్పలు పెడుతుందని అన్నారు. రైతులకు అండగా బిఆర్ఎస్ ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని అన్నారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక చర్యలను ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ నిలదీస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, బెల్లంపల్లి మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బత్తుల సుదర్శన్, బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, నియోజకవర్గ వివిధ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కడియం కు సిగ్గు ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

### స్టేషన్ ఘన్పూర్ ను గెలిపించండి కడియం శ్రీహరిని ఓడించండి

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 06 , (జనం సాక్షి ) :** నీతి నిజాయితీ అని చెప్పుకునే కడియం శ్రీహరి సిగ్గు, శరం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి నియోజకవర్గంలోఅడుగుపెట్టాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు ముఖ్య అతిధిగా హాజరైన జనగామ ఏమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఏర్పర్చిన మంచి సాగునీటి వ్యవస్థను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా ఉపయోగించుకోవాలో తెలియక పంట పొలాలను ఎండపెడుతూ రైతులను తీవ్రంగా నష్ట పరచడం జరుగుతుందని అన్నారు. చాలామంది నాయకులు నీతి, నిజాయితీ, తొక్క తోలు అని చెప్పు కుంటు పదవుల కోసం పార్టీలు మారుతూ నాయకుల ను, కార్యకర్తలను మధ్యలోనే వదిలి పోతున్నారని అలాంటి వారిని నమ్మీ మోసపోవద్దని అన్నారు, మన బిఆర్ఎస్ పార్టీ నుండి తాలు మొత్తం పోయిందని , ఇప్పుడు పార్టీలోఉన్న వారంతా నిజమైన నాయకులు కార్యకర్తలు ఉన్నారని అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ మొత్తంలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి మోసం చేసిన కడియం శ్రీహరిని ఓడించాల ని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో కడియం శ్రీహరిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఏ ఒక్కరోజు రైతుల గురించి మాట్లాడకుండా రైతులను పట్టించుకోలేదన్నా రు. అయినప్పటికీ కెసిఆర్ కడియం కూతురుకు వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే డబ్బుల కోసం, పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరార ని అన్నారు. రైతుల గురించి అడగాల్సిన ఎమ్మెల్యే అమ్ముడు పోయిండనిఅన్నారు.రేవంత్ రెడ్డికిఅమ్ముడు పోయిన కడియం శ్రీహరి వరికి క్వింటాలకు 500 బోన స్ ఇప్పించాలని, రైతుబంధు అందరికీ వెంటనే అందే లా చూడాలని, తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతులకు సాగునీరు ఇప్పించాలని డిమాం డ్ చేశారు. లేనియెడల నీచ రాజకీయాలు మానుకొని కడియం ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేయాలన్నారు. తాను చీడపు రుగుఅని కడియం మాట్లాడుతున్నాడని నేను చీడపురుగును అయితే జనగామలో ప్రజలు ఎలా గెలిపించారని అన్నారు. మాయ మాటలు చెప్ప డం ఇకనైనా మానుకోవాలని అన్నారు. స్టేషన్గన్పూర్ మున్సిపా ాలిటీ కాకుండా అడ్డుకున్నది కడియం శ్రీహరి కాదా అని,మంత్రి గా పని చేసి ఒక డిగ్రీ కాలేజ్ తీసుకు రాలేకపోయావని,వంద పడకల ఆస్పత్రి తీసుకురాలేక పోయావని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కడియంను రాజకీయంగా బొంద పెట్టడం ఖాయం అన్నారు. గన్ పూర్ ను గెలిపించుకొని కడియంను ఓడించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ జెడ్పి చైర్మన్ సుధీర్ కుమార్,జడ్పీటీసీలు జయశ్రీ, సరిత,నాయకులు రాకేష్ రెడ్డి, మెట్టు శ్రీనివాస్, జోరిక రమేష్, ఎడవెల్లి కృష్ణారెడ్డి, అక్కెనపల్లి బాలరాజు, ఆకుల కుమార్,మహేందర్ రెడ్డి,చేవెళ్ల సంపత్,పల్లెపా టి జయపాల్ రెడ్డి, జనగాం యాదగిరి, ఇనుగాల నర సింహారెడ్డి, మాచర్ల గణేష్ గౌడ్, చల్లా చందర్ రెడ్డి, మారపల్లి ప్రసాద్, బాలు, జయపాల్ వివిధ గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని జయశంకర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం డిఎల్ఎస్ఏ హాలులో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి హాజరై మాట్లాడుతూ ప్రతి మనిషి నిత్యజీవితంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తులో ఏదైనా సాధించగలమన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, కాబట్టి ప్రతి ఒక్కరు తమ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా జడ్జి బిపి, షుగర్ పరీక్షలు టెస్ట్ చేయించుకున్నారు. కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుళ్లు అందరూ కూడా బిపి, షుగర్ పరీక్షలు చేయించు కున్నారు. అంతకుముందు కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్ తో సమన్వయ సమావేశం నిర్వహించి, పలు విష యాలపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, ఏఓ. అనిత, వాణి, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేరుగు రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, మెడికల్ ఆఫీసర్లు సుభాష్, సంపత్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుళ్ళు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, స్టాఫ్ నర్స్ లు పాల్గొన్నారు.

## జనజాతర సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**పెద్దవంగర ఏప్రిల్ 06(జనం సాక్షి )** ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝున్సీ రెడ్డి ఆదేశాల మేంకు శనివారం మండల కేంద్రం నుండి తుక్కుగూడ తెలంగాణ బహిరంగ సభకు బయలుదేరిన మండల నాయకులు, కార్యకర్తలకు మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, జెండా ఊపి ప్రారంభించారు. రంగు మురళి మాట్లాడుతూ. రాబోయే లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని 12 స్థానాలు విజయం సాధిసుందన్నారు. దేశంలోని కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు బీస్ హరికృష్ణ గౌడ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, సీనియర్ నాయకులు బానోతు వెంకన్న, బానోతు వెంకన్న, హెచ్ఎం సంకెపల్లి రవీందర్ రెడ్డి, జాటోత్ వెంకన్న, పాండు నాయక్, ఓట్ల వీరారెడ్డి, వివిధ గ్రామల అధ్యక్షులు మహేష్, సతీష్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.